RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 10 మే 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## బ్లాక్‌లో ఐపీఎల్ టిక్కెట్ల అమ్మకం

- వారి సంతకాలు ఫోర్జరీ చేసి మరీ!
- ఉప్పల్‌లో నకిలీ వీఐపీ లేఖలతో ఐపీఎల్ టిక్కెట్ల అమ్మకం
- బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు
- అధిక ధరలకు టికెట్ల అమ్మకం
- క్రికెట్ అసోసియేషన్ వర్గాల్లో కలకలం

## ఆటోలకు ఉచితంగా
# రెట్రో ఫిట్టింగ్



- ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలి
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ప్రకటన
- మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం
- రాష్ట్రాన్ని 3భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని వెల్లడి

**హైదరాబాద్**

పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, సిగ్నల్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని మల్టీ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన - మిగతా3లో



## తదుపరి సీడీఎస్‌గా లెఫ్టినెంట్ జనరల్ రాజా సుబ్రమణి

- నేవీ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్
- నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్ ఎస్ రాజా సుబ్రమణిని నియామకం
- నేవీ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియమించిన ప్రభుత్వం




## పార్టీలను చీల్చడానికే ఈడీ, సీబీఐ దాడులు

- బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్
- పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ దాడులు
- రాజకీయ నేతలను బెదిరించి బీజేపీలో చేర్చడమే ఈ దాడుల ఉద్దేశం
- అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు



# నేడు ప్రధాని మోదీ రాక

- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు
- సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు.
- ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ నేటి మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, మఫ్టీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట - మిగతా3లో

## ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్

- టీవీకేకు వీసీకే, ఐయూఎల్ మద్దతు
- మెజారిటీ మార్క్ దాటేసిన విజయ్
- టీవీకేకు మద్దతిస్తూ లేఖ ఇచ్చిన వీసీకే నేత తిరుమావళవన్
- వీసీకే మద్దతుతో 118కి చేరిన విజయ్ పార్టీ టీవీకే బలం
- ఆదివారం సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం





## బంగాల్‌లో 'సువేందు' శకం

- బీజేపీ తొలి సీఎంగా ప్రమాణం
- బంగాల్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి
- హాజరైన ప్రధాని మోదీ, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు

## మనందరి తొలి శత్రువు బీజేపీనే

- బీజేపీని ఎదుర్కోవడానికి అన్ని ప్రాంతీయ పార్టీలు ఏకం కావాలి
- టీఎంసీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీ
- పశ్చిమ బెంగాల్‌లోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒక ఉమ్మడి వేదిక కింద ఏకం కావాలి
- బీజేపీని వ్యతిరేకిస్తున్న విద్యార్థి సంఘాలు, ఎన్జీవోలు కూడా బీజేపీకి వ్యతిరేకంగా ఏకం కావాలి



### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై
## పోక్సో కేసు నమోదు

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, ఓ బాలిక పరస్పరం కేసులు
- బాలిక బ్లాక్‌మెయిల్ చేస్తూ, మానసికంగా వేధిస్తుందంటూ బండి భగీరథ్ ఫిర్యాదు
- కేసులు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు



**హైదరాబాద్**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, ఓ బాలిక పరస్పరం పోలీస్ స్టేషన్‌లలో కేసు పెట్టుకున్నారు. కొందరు మిత్రుల ద్వారా పరిచయమైన బాలిక డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేస్తూ, మానసికంగా వేధిస్తుందంటూ నిన్న సాయంత్రం బండి సంజయ్ కుమారుడు భగీరథ్ బాలిక, ఆమె తల్లిదండ్రులపై కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో - మిగతా3లో



## గోవాలో రివర్స్ క్రైమ్... విదేశీయుల నేరాలపై షాకింగ్ రిపోర్ట్!

- గోవాలో విదేశీయులు బాధితులుగా కన్నా నిందితులుగా ఉన్న కేసులే ఆరు రెట్లు ఎక్కువ
- 2022-2024 మధ్య 206 కేసుల్లో విదేశీయులు నిందితులుగా నమోదయ్యారు
- మాదకద్రవ్యాలు, వీసా గడువు ఉల్లంఘన వంటి కేసులే అధికంగా ఉన్నాయి
- నైజీరియా, రష్యా, నేపాల్ సహా పలు దేశాల పౌరులపై కేసులు నమోదు
- అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారి కోసం ప్రత్యేక డిటెన్షన్ సెంటర్ ఏర్పాటు

## ఆధారాలున్నాయ్
# కేసులు కొట్టేయలేం

- మిల్లుల్లో ధాన్యం మళ్లింపుపై దర్యాప్తు జరగాల్సిందే'
- మిల్లుల్లో ధాన్యం మళ్లింపు ఆరోపణలపై దర్యాప్తు జరగాల్సిందేనని హైకోర్టు స్పష్టం
- మిల్లర్లపై ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలున్నాయని వ్యాఖ్య
- మిల్లర్లు దాఖలు చేసిన 58 పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు



**హైదరాబాద్**

రాష్ట్రంలో పలు మిల్లుల్లో ధాన్యం మళ్లింపు ఆరోపణలపై దర్యాప్తు జరగాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. మిల్లర్లపై ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలున్నాయని, ఈ దశలో కేసును కొట్టివేయలేమని ఉత్తర్వులు జారీ చేసింది. మిల్లింగ్ కోసం 2022-23 సంవత్సరంలో పంపిన ధాన్యాన్ని మిల్లర్లు దురుద్దేశంతో సొంత ప్రయోజనాల కోసం మళ్లించారన్న ఆరోపణలపై దర్యాప్తు జరగాల్సిందేనని స్పష్టం చేసింది. ధాన్యానికి సంబంధించి రూ.3 వేల 960 కోట్ల బకాయిల చెల్లింపుల్లో విఫలమయ్యారంటూ రైస్ మిల్లుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వం నమోదు చేసిన క్రిమినల్ - మిగతా3లో

# పేరుకే ఫోర్త్ ఎస్టేట్...శాసిస్తున్న సమాచార శాఖ !! అక్రిడియేషన్ మంజూరు లో పెత్తం గురి !!

నిజాన్ని ప్రాణం పణంగా పెట్టి రాస్తున్నాం... చీకటిలో వెలుగై నిలుస్తాం...మౌనం మాకు సాధ్యం కాదే... దాడులు వచ్చినా దిగమింగాము... ధర్మం కోసం కలం ఆపం... జర్నలిస్టు ఊపిరి ఆగితే... ప్రజాస్వామ్యం నిలబడదే... రాత్రిళ్లు నిద్రలేని కళ్లతో... సత్యం కోసం పరుగులు తీస్తాం... బాధలన్నీ గుండెలో దాచుకుని... ప్రజల కోసం వార్తలు రాస్తాం... బయట గౌరవం కనిపించినా... లోపల ఎన్నో గాయాలుంటాయ్... ఇంటి బాధల మధ్యనైనా... కర్తవ్యమే మాకు దైవం...ప్రజల తరపున బాధ్యత గా వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే జర్నలిస్టుల పై పౌర సమాచార శాఖ కబందహస్తాల్లో నలుగుతున్న జర్నలిస్టుల సంఘాలు మచ్చుకైనా స్పదించడం లేదు ముఖ్యంగా పౌర సమాచార శాఖ అధికారులతో పేచీ పెట్టుకుంటే తమకు అక్రిడియేషన్లు పై కోత విదిస్తారేమో అనే భయం తో జర్నలిస్టుల హక్కులు పై గళం విప్పడం లేదని తెలుస్తోంది.గతం లో జర్నలిస్టుల వార్తల కోసం పౌర సమాచార శాఖ అధికారులు వారికి ఎంతో గౌరవం ఇచ్చే వారు ఇప్పటి పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయి కారణాలు మన జర్నలిస్టుల ఐక్యతే లోపం.ఒకరి పై ఒకరు చిన్న పెద్ద పేపర్లు అంటూ తేడాలు చూపించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పడం లో అతిశయోక్తి కాదు.జర్నలిజానికి అక్రిడియేషన్ ముఖ్యం అని అపోహలు సృష్టించి కొంతమంది వర్కింగ్ జర్నలిస్టుల పై తప్పుడు సూచనలు అని తెలుస్తోంది. నిజానికి జర్నలిస్టు లకు అక్రిడియేషన్ హేతు బద్ధం కాదని కొంతమంది మూర్ఖులకు తెలియక పోవడమే .దానితోనే జర్నలిస్టుల విలువలు కాల రాసి పోతుందనని తెలుస్తోంది.. ముఖ్యంగా ఇలాంటి సంఘటనలు తోనే జర్నలిజానికి విలువ లేదని సమాచారం.... నిజం రాస్తే బెదిరింపులే... మౌనం వహిస్తే నిందలే... ఈ కలం మౌనమైతే ఇక... చరిత్రే రక్తం కారుస్తుందే... నకిలీల నీడలు పెరిగినా... నిజమైన స్వరం మూగ పోదు... ధనం కోసం లొంగని వాళ్లే... జర్నలిజానికి అసలైన జ్యోతి... దాడులు చేసిన చేతులకంటే...నిజం చెప్పే కలం గొప్పది... ఒక్క జర్నలిస్టు పడిపోతే...వేల ప్రశ్నలు లేస్తాయే...పేరుకే ఫోర్త్ ఎస్టేట్...రక్తంతో రాస్తున్నాం వార్తలే... మమ్మల్ని కాపాడే రోజు వస్తే... ప్రజాస్వామ్యం చిరునవ్వు చిందించే... జర్నలిస్టు గౌరవం కాపాడుతాం... కలం శబ్దం ఆగనీయం... నిజం కోసం పోరాడుతాం...జర్నలిస్టు బ్రతికితేనే...సమాజానికి సత్యం తెలుస్తుంది...కలం వెలుగు ఆరిపోతే...ప్రజాస్వామ్యం చీకటవుతుంది...



# బంగాల్‌లో 'సువేందు' శకం

బంగాల్‌లో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. బంగాల్ 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి శనివారం బాధ్యతలు చేపట్టారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఆర్ఎన్ రవి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. 1971తర్వాత కలకత్తాయేతర జిల్లా నుంచి సీఎం పదవి చేపట్టిన మొదటి వ్యక్తిగా సువేందు అధికారి నిలిచారు. ఒకప్పుడు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడిగా ఉన్న సువేందు అధికారి, ఇప్పుడు ఆమెనే ఓడించి సీఎం పగ్గాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలోనే బీజేపీ శాసనసభ్యులు దిలీప్ ఘోశ్, అగ్నిమిత్రా పాల్, అశోక్ కీర్తనియా, నితీశ్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడూ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడు సహా పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో పాటు పలు ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారానికి ముందు ఓ వాహనంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు సువేందు అధికారి వేదిక వద్దకు వచ్చారు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన ఎన్డీఏ మద్దతుదారులకు అభివాదం చేస్తూ ఇద్దరూ ముందుకు సాగారు. అక్కడున్న వారంతా ప్రధాని మోదీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. వేదిక వద్ద రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి మోదీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు పలువురు కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. సంప్రదాయ



దుస్తుల్లో కళాకారులు నృత్యప్రదర్శన చేశారు. మరికొందరు సంగీత వాయిద్యాలతో అలరించారు.

**సీనియర్ నేత కాళ్లు మొక్కిన ప్రధాని**

ఈ కార్యక్రమంలో ఆసక్తికర సన్నివేశం ఒకటి జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ వేదికపై ఓ వృద్ధుడి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న సంఘటన వేడుకలో ప్రత్యేకంగా నిలిచింది. బంగాల్?లో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుండటంతో ఆ రాష్ట్ర బీజేపీ సీనియర్ నేతల్లో ఒకరైన 98 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌ను ఈ కార్యక్రమానికి కమలదళం ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఆయనను గౌరవించి సత్కరించింది. ఈ సందర్భంగా వేదికపై ప్రధాని మోదీ ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మఖన్‌లాల్ పాదాలకు నమస్కరించి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు ప్రధాని. 1952లో కశ్మీర్‌లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో పాటు ఉద్యమంలో పాల్గొన్న మఖన్‌లాల్ అక్కడ భారత జెండా ఎగురవేసిన ఘటనలో జైలుకెళ్లారు. స్వతంత్ర భారతంలో జరిగిన జాతీయోద్యమం సమయంలో కీలకంగా వ్యవహరించారు.

**'సోనార్ బంగ్లా యుగం ప్రారంభం'**

బంగాల్‌లో సోనార్ బంగ్లా యుగానికి అధికారికంగా శ్రీకారం చుట్టామని సువేందు అధికారి పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు సవేందుకు అధికారి ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'బంగాల్?కు ఇది చారిత్రాత్మక ఉదయం. విజనరీ నాయకుడు ప్రధాని మోదీ మోదీని సిటీ ఆఫ్ జాయ్‌కు స్వాగతించడం గర్వకారణం. స్వాతంత్ర్యం తర్వాత బంగాల్?లో తొలి బీజేపీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేస్తుండటం ద్వారా మన స్థాపకుల కలలను సాకారం చేస్తున్నాం. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగిన దుర్వినియోగ పాలనకు నేటితో ముగింపు పలుకుతున్నాం. ఇక నుంచి అభివృద్ధి, శాంతి, సుసంపన్నత లక్ష్యంగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇది సోనార్ బంగ్లా యుగానికి అధికారిక ఆరంభం' అని సువేందు అధికారి ఎక్స్‌లో రాసుకొచ్చారు. 2026 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుంది. గత 15 ఏళు ‌్లగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్? పాలనను అంతం చేసింది. ఇక టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. సువేందు అధికారి నందిగ్రామ్, భవానీపూర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేశారు. భవానీపూర్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై 15 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది.

# తదుపరి సీడీఎస్‌గా లెఫ్టినెంట్ జనరల్ రాజా సుబ్రమణి

భారత తదుపరి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్ఎస్ రాజా సుబ్రమణి (రిటైర్డ్)ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయన రక్షణ వ్యవహారాల విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్) కార్యదర్శిగానూ వ్యవహరించనున్నారు. మరోవైపు చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్‌గా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియమితులయ్యారు. ఈ నెల 31 బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది.

ప్రస్తుత ప్రస్తుత సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ మే 30న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ఆయన స్థానంలో రాజా సుబ్రమణి బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఎన్ఎస్ రాజా సుబ్రమణి జాతీయ భద్రతా మండలి కార్యదర్శిత్వంలో (ఎన్ఎస్‌సీఎస్) సైనిక సలహాదారుగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతకుముందు 2024 జూలై 1 నుంచి 2025 జూలై 31 వరకు భారత సైన్య ఉప ప్రధానాధికారిగా (వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్) పనిచేశారు. అలాగే 2023 మార్చి నుంచి 2024 జూన్ వరకు సెంట్రల్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా సేవలందించారు. ఎన్‌డీఏ, ఇండియన్ మిలిటరీ అకాడమీ పట్టభద్రుడైన రాజా సుబ్రమణి 1985 డిసెంబర్ 14న గఢ్వాల్ రైఫిల్స్ 8వ బెటాలియన్‌లో కమిషన్ పొందారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని జాయింట్ సర్వీసెస్ కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజ్, దిల్లీ నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌లలో శిక్షణ పొందారు. లండన్ కింగ్స్ కాలేజ్ నుంచి ఎంఏ, మద్రాస్ యూనివర్సిటీ నుంచి డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఫిల్ పట్టాలు సాధించారు.

**నాలుగు దశాబ్దాలకు పైగా సేవలు**

నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన సైనిక సేవల్లో అసోం, జమ్ముకశ్మీర్, పశ్చిమ, ఉత్తర సరిహద్దు ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ రైనో కింద అసోంలో 16 గఢ్వాల్ రైఫిల్స్‌కు కమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్‌లో 168





ఇన్ఫెంట్రీ బ్రిగేడ్, సెంట్రల్ సెక్టార్‌లో 17 మౌంటైన్ డివిజన్‌కు నాయకత్వం వహించారు. పశ్చిమ సరిహద్దులో భారత సైన్యానికి కీలకమైన 2 కార్ప్స్‌కు కూడా కమాండర్‌గా వ్యవహరించారు. అదనంగా జాతీయ రక్షణ అకాడమీలో డివిజనల్ ఆఫీసర్, కజకిస్థాన్‌లో డిఫెన్స్ అటాషే, మిలిటరీ ఇంటెలిజెన్స్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్, వెల్లింగ్టన్ డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్‌లో చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వంటి పలు కీలక హోదాల్లో సేవలందించారు. దేశ భద్రతకు ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పరమ విశిష్ట సేవా మెడల్ , అతి విశిష్ట సేవా మెడల్ వంటి గౌరవ పురస్కారాలతో సత్కరించింది.


**2028 వరకు నేవీ చీఫ్‌గా స్వామినాథన్ బాధ్యతలు**

ప్రస్తుతం నేవీ చీఫ్‌గా ఉన్న అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజున వైస్ అడ్మిరల్ కృష్ణ స్మామినాథన్ బాధ్యతలు స్వీకరించ నున్నారు. 2028 డిసెంబర్ 31, వరకూ ఆ పదవిలో కొనసాగుతారు. వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ 2025 జూలై 31న పశ్చిమ నౌకాదళ కమాండ్ 34వ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన 1987 జూలై 1న భారత నౌకాదళంలో చేరారు. కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ విభాగాల్లో నిపుణుడిగా గుర్తింపు పొందారు. కృష్ణ స్వామినాథన్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి. అలాగే యునైటెడ్ కింగ్‌డమ్‌లోని జాయింట్ సర్వీసెస్ కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజ్, శ్రీవెన్‌హామ్; కరంజాలోని కాలేజ్ ఆఫ్ నావల్ వార్‌ఫేర్; అమెరికాలోని రోడ్ ఐలాండ్, న్యూపోర్ట్‌లో ఉన్న యునైటెడ్ స్టేట్స్ నావల్ వార్ కాలేజ్‌లలో శిక్షణ పొందారు.

**పలు కీలక నౌకలకు కమాండ్**

నౌకాదశంలో కృష్ణ స్వామినాథన్ అనేక కీలక బాధ్యతలు నిర్వర్తించారు. క్షిపణి నౌకలు ఐఎన్ఎస్ విద్యుత్, వినాశ్; మిసైల్ కార్వెట్ ఐఎన్ఎస్ కులిశ్; గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ మైసూర్; విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యలకు కమాండర్‌గా పనిచేశారు. రియర్ అడ్మిరల్ హోదాకు పదోన్నతి పొందిన అనంతరం కొచ్చిలోని సదరన్ నావల్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ (ట్రైనింగ్)గా సేవలందించారు. భారత నౌకాదళంలో శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. నౌకాదళంలోని అన్ని విభాగాల్లో ఆపరేషనల్ భద్రతను పర్యవేక్షించే ఇండియన్ నావల్ సేఫ్టీ టీమ్ ఏర్పాటులో కూడా ఆయన ముఖ్య పాత్ర వహించారు. వైస్ అడ్మిరల్ హోదాలో ఆయన వెస్ట్రన్ నావల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా, కంట్రోలర్ ఆఫ్ పర్సనల్ సర్వీసెస్‌గా, నావల్ హెడ్‌క్వార్టర్స్‌లో చీఫ్ ఆఫ్ పర్సనల్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుత బాధ్యతలకు ముందు నావల్ హెడ్‌క్వార్టర్స్‌లో వైస్ చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్‌గా పనిచేశారు.

## భీమిరెడ్డి నర్సింహా రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నివాళులు వీరు సామాజిక రాజకీయ కార్యకర్త కమ్యూనిస్టు నాయకుడు ఆయన భారతీయ కమ్యూనిస్టు పార్టీ తరపున మిర్యాలగూడ లోక్సభ నియోజకవర్గం నుండి ఎంపీగా 1971 నుండి 1984 నుండి 1991 వరకు ఎన్నికయ్యారు పార్లమెంటు సభ్యులు నియోజకవర్గం మిర్యాలగూడ వ్యక్తిగత వివరాలు వీరి యొక్క జననం, 15,12,1923, వయస్సు 102 సంవత్సరములు వీరి యొక్క గ్రామం కవిరాల గ్రామం నల్లగొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం జీవిత భాగస్వామి సరోజనమ్మ సంతానం ఇద్దరు కొడుకులు ఒక కూతురు మతం హిందు జీవిత విశేషాలు ఈయన నల్లగొండ జిల్లాలోని కరివిరాల గ్రామంలో వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో 1922 మార్చి 15న భీమిరెడ్డి నరసింహారెడ్డి గారు జన్మించినారు ఈయన తండ్రి పేరు రాంరెడ్డి పదవ తరగతి వరకు చదువుకున్న రూ 1945లో సరోజనమ్మ గారిని వివాహం చేసుకున్న వీరికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సేవలు పాతిక సంవత్సరాలు పార్లమెంటరీ జీవితంలో మచ్చలేని కమ్యూనిస్టు నాయకునిగా పేరుపొందారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమం ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో 1971లో జరిగిన లోకసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి అభ్యర్థిని ఓడించి ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారు సిపిఎం నాయకుడు బి.ఎన్.రెడ్డి ఒక్కరే కావడం విశేషం సామాజిక న్యాయం లక్ష్యంగా రాజ్యాధికారం కోసం రాజీలేని పోరాటం సాగించినాడు 1996లో లక్ష మందిని సమీకరించి సూర్యాపేట పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి విఖ్యాత ఆయనది ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి సిపిఎం సిపిఎంఐ వరకు పార్టీ ఏదైనా ఆయన జీవితమంతా ప్రజల కొరకు పోరాడాడు ఏడు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమంలో దిగ్గజముగా వెలుగొందిన బి.యన్.రెడ్డి 2008 మే 9న తుది శ్వాస విడిచాడు ఆకలి దప్పికలు అసమానతలు లేని సమాజం నిర్మించాలని ఆహారహంగా తపించినాడు పదవులు 1957 నుండి 62 వరకు 1967 నుండి 1975 వరకు శాసనసభ్యులుగా పని చేసినారు 1971 ఐదవ లోకసభ 1984 లో 8 లోకసభ 1991లో పదవలోక సభకు మిర్యాలగూడ లోక్సభ నియోజకవర్గం లోకసభ సభ్యులు 1986లో చైనా 1982లో 1983లో యు ఎస్ ఎస్ ఆర్ పర్యటించినారు నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా మరొక్కసారి నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేపీసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్

## నల్లోల్ల లక్ష్మణ్ జన్మదిన శుభాకాంక్షలు

**10/05/1984**

**లినిర్మల్ జిల్లా గ్లోబ్ న్యూస్ 24/7.**



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ 9/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. దినపత్రిక ప్రతినిధులు. న్యూస్ ప్రతినిధులు. స్నేహితులు బంధుమిత్రులు తెలుపుతున్నారు. ఇట్లాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నా స్నేహితులు. అనిల్. మహేందర్ సాగర్ మరియు బంధుమిత్రులు భార్య విజయలక్ష్మి. కూతురు ప్లాక్ష కుమారులు నిషాల్ కుమార్. చైతన్ శర్మ.

## మనందరి తొలి శత్రువు బీజేపీనే

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పగ్గాలు చేపట్టిన బీజేపీని ఎదుర్కోవడానికి అన్ని ప్రాంతీయ పార్టీలు ఏకం కావాలని టీఎంసీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. 15 ఏళ్ల టీఎంసీ పాలనకు ముగింపు పలుకుతూ బీజేపీకి ప్రజలు అధికారం కట్టబెట్టి, సీఎంగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేసిన తరుణంలో మమతా ఈ వ్యాఖ్యలు చేశారు. అన్ని పార్టీల శత్రవు బీజేపీనేనని, అందుకోసం అంతా ఏకం కావాలన్నారు మమతా. పశ్చిమ బెంగాల్‌లోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒక ఉమ్మడి వేదిక కింద ఏకం కావాలని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ' వామపక్ష, అతివాద వామపక్షాలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసి ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేయాలని నేను పిలుపునిస్తున్నా. బీజేపీని వ్యతిరేకిస్తున్న విద్యార్థి సంఘాలు, ఎన్జీవోలు కూడా బీజేపీకి వ్యతిరేకంగా ఏకం కావాలి' అని అన్నారు. బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి బీజేపీ నాయకుడిగా సువేందు అధికారి నిలిచిన తరుణంలోనే మమతా ఈ సందేశం ఇచ్చారు. మే 4న జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంతో మమతా పార్టీ ఘోర పరాజయం తప్పలేదు. ఆ సమయంలో బీజేపీపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది బీజేపీ గెలుపు కాదని, కుట్ర చేసి గెలిచారని ధ్వజమెత్తారు. నైతికంగా గెలుపు మాత్రం తమదేనని మమతా పేర్కొన్నారు.


## గోవాలో రివర్స్ క్రైమ్... విదేశీయుల నేరాలపై షాకింగ్ రిపోర్ట్!

ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన గోవాలో మరో చీకటి కోణం వెలుగులోకి వచ్చింది. ఇక్కడ విదేశీయులపై జరిగే నేరాల కన్నా, వారే స్వయంగా పాల్పడే నేరాలు చాలా ఎక్కువగా ఉన్నాయని జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) డేటా స్పష్టం చేస్తోంది. 2022 నుంచి 2024 మధ్య కాలంలో విదేశీయులు బాధితులుగా ఉన్న కేసులతో పోలిస్తే, వారు నిందితులుగా ఉన్న కేసులు ఏకంగా ఆరు రెట్లు అధికంగా నమోదయ్యాయి. ఈ గణాంకాలు గోవాలో పెరుగుతున్న నేరాల ధోరణిని సూచిస్తున్నాయి. ఎన్సీఆర్బీ డేటా ప్రకారం, గత మూడేళ్లలో గోవా పోలీసులు విదేశీయులకు సంబంధించి మొత్తం 251 కేసులు నమోదు చేశారు. వీటిలో ఆశ్చర్యకరంగా 206 కేసుల్లో విదేశీయులే నిందితులుగా ఉన్నారు. కేవలం 45 కేసుల్లో మాత్రమే వారు బాధితులుగా ఉన్నారు. ముఖ్యంగా 2024లో విదేశీయులు చేసిన నేరాలు 27 శాతం పెరిగాయి. హత్యాయత్నం, అత్యాచారం, మోసం, దాడులతో పాటు ఫారినర్స్ యాక్ట్ ఉల్లంఘన, మాదకద్రవ్యాల అమ్మకం, రవాణా వంటి తీవ్రమైన నేరాల్లో వారి ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఈ నేరాలకు సంబంధించి

మహాన్ న్యూస్

# దుర్గబాయి దేశముఖ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్


**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ దుర్గాబాయి దేశ్ముఖ్ గారి వర్ధంతి ఘన నివాళులు వీరి యొక్క జననం, 15,7,1909, ఆ రోజున జన్మించినారు వీరి యొక్క మరణం, 9,5,1981, ఆ రోజున మరణించినారు భారత స్వాతంత్ర సమరయోధురాలు సంఘసంస్కర్త రచయిత్రి న్యాయవాది సామాజిక కర్త చెన్నై హైదరాబాదులో ఉన్న ఆంధ్ర మహిళా సభలను ఆమె స్థాపించినారు ఆమె భారత రాజ్యాంగ సభ భారత దేశ ప్రణాళిక సంఘం సభ్యురాలు ఆమెను భారతదేశం లో సామాజిక సర్వీస్ మధర్ గా పిలుస్తారు ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్పర్సన్ గా వ్యవహరించినారు ఆమె జన్మస్థలం రాజమండ్రి వృత్తి న్యాయవాది సంఘసేవ పేరు పడ్డది ఆంధ్ర మహిళా సభ భాగస్వామి సిడి దేశ్ముఖ్ తల్లితండ్రులు రామారావు తండ్రి కృష్ణవేణమ్మ తల్లి , జీవిత విశేషాలు దుర్గాబాయి దేశ్ముఖ్ మద్రాసు ప్రెసిడెంట్ లోని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లోని రాజమండ్రిలో 1909 జూలై 15న మధ్యతరగతి దేశస్థ బ్రాహ్మణ కుటుంబంలోని రామకృష్ణ కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించింది 8 ఏళ్ల వయసులోనే ఆమెకు తన మేనమామ సుబ్బారావు తో వివాహం అయింది తర్వాత ఆమె ఆ వివాహాన్ని వ్యతిరేకించింది ఆమె నిర్ణయాన్ని తండ్రి సోదరుడు అంగీకరించారు బాల్యం నుండి ప్రతిభ పాట వాళ్లను కనబరుస్తూ పది సంవత్సరాల వయసులోనే హిందీలో పాండిత్యం సంపాదించింది హిందీ పాఠశాలలు నెలకొల్పి అన్ని వయస్సు వారికి విద్యా బోధన అందించింది బెనారసి విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్ లేషన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎంఏ పొలిటికల్ సైన్స్ 1942లో ఎల్ ఎల్ బి పూర్తి చేసింది న్యాయ శాస్త్రం చదివిన తరువాత మద్రాసులో హైకోర్టు వద్ద సాధన ప్రారంభించింది స్వాతంత్ర పోరాటం దుర్గాబాయి చిన్ననాటి నుండి స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకొని తన 12 ఏళ్ల వయసులో ఆంగ్ల విద్య పై పోరాటం ప్రారంభించింది ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికల హిందీ పాఠశాలను ప్రారంభించింది తెలుగు గడ్డపై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకొని 12 ఏళ్ల వయసులోనే ఆమె విరాళాలను సేకరించి ఆయనకు అందించింది మహాత్ముని సూచన మేరకు మారు ఆలోచించకుండా తన చేతులకున్న బంగారు గాజులను కూడా విరాళంగా అందించింది 1923 లో కాకినాడలో కాంగ్రెస్ సభలకు వాలంటీర్ గా పని చేస్తూ నెహ్రూ వద్ద టిక్కట్టు లేని కారణం చేత ఆయనను అనుమతించక తన కర్తవ్యాన్ని నిర్వహణకు గాను ఆయన నుండి ప్రశంసలు పొందింది ఆపై మహాత్ముని ఆంధ్ర పర్యటనలో ఆయన హిందీ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించి ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని అరెస్టు కాబడింది స్వాతంత్ర సమరకాలంలో ఉద్యమాల్లో పాల్గొని విరాళాలను విద్యాభ్యాసం చేసి ఎంఏ బి ఎల్ బి ఏ ఆనర్స్ చేసి న్యాయ కోవిదురాలుగా ప్రఖ్యాత క్రిమినల్ లాయర్ గా పేరుగాంచింది నియోజకవర్గ నేతలు దుర్గాబాయి అనే మహిళా సంస్థలను సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించింది స్త్రీల అభ్యున్నతికి కృషిచేసింది ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నం ప్రస్తుతం చెన్నైలో ఆంధ్ర మహిళా సభ స్థాపించబడింది 1937లో లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్ని ప్రారంభించింది ఆమె 1941లో ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించింది సంపాదకత్వం బాధ్యతలను నెరవేర్చింది 1958లో హైదరాబాద్లో ఆంధ్ర మహిళ సభ ను స్థాపించింది ఆంధ్ర విశ్వవిద్యాలయం లో మహిళ వసతి గృహ ఏర్పాటుకు పాటుపడడమే కాక రాష్ట్రమంతటా అన్ని కళాశాలలు వసతి గృహాలుగా నర్సింగ్ హోమ్ వృత్తి విద్యా కేంద్రాలు నెలకొల్పింది చెన్నైలో 70 మంది కార్యకర్తలతో ఉదయ వనం అను పేరుతో సత్యాగ్రహ శిబిరం ఏర్పరిచింది 1953లో ఆర్థిక మంత్రి చింతామణి దేశముఖ తో వివాహం జరిగింది 1971లో సాక్షరభారత వనం ప్రారంభించింది ఆంధ్ర




విశ్వవిద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ వృత్తి ప్రధానం చేసింది భారత రాజ్యాంగ నిర్మాణ సభలో 1946 నుండి 50 వరకు సభ్యురాలిగా పనిచేసి పిమ్మట 1952లో ప్లానింగ్ కమిషన్ సభ్యురాలిగా పనిచేసింది ఆ సందర్భంగా సిడి దేశముక్ తో కలిగిన పరిచయం పరిణయాన్నికి దారితీసింది వీరి వివాహం 1953 జనవరి 22న జరిగింది ఈవిడ 1953 ఆగస్టులో భారత ప్రభుత్వం చే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేసింది ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అనే అసోసియేషన్కు అధ్యక్షురాలుగా పనిచేసింది నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి

# కింజారపు అచ్చం నాయుడు గారు వీరి ధర్మపత్ని మాధవి గార్ల కు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు కింజరపు అచ్చం నాయుడు గారు వారి ధర్మపత్ని మాధవి గార్ల 25 వసంతాల పెళ్లిరోజు సందర్భంగా వీరికి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మరియు వీరి యొక్క సోదరుడు స్వర్గీయ కింజారపు ఎర్రం నాయుడు గారు వారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా పార్లమెంటులో వారి యొక్క హావభావాలు వారి యొక్క ఉపన్యాసానికి పార్లమెంటు హాలు దద్దరిల్లిపోయేది అలాంటి వ్యక్తి సోదరుడుగా కింజారపు అచ్చం నాయుడు గారు వారి ధర్మపత్ని మాధవి గార్ల పెళ్లిరోజు సందర్భంగా వారి ఇద్దరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు అచ్చం నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వంలో టెక్కలి నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న మీరు అభివృద్ధి ప్రదాత విశ్వ నగర విజేత అమరావతి ప్రధాత అమరావతి రాజధానిని అందరాని ఎత్తుకు తీసుకు వెళు తున్న గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారు వారి యొక్క ప్రభుత్వంలో మీరు శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను ఎందుకనగా ప్రపంచ దేశాలలో మా యొక్క హైదరాబాదును మరియు హైటెక్ సిటీని ప్రపంచ స్థాయిలో గుర్తింపునిచ్చి మా యొక్క హైదరాబాద్ వాసులకు తెలంగాణ వాసులకు ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా వాసులకు హైటెక్ సిటీలో ఒక వట వృక్షాన్ని నాటిన మీరు నేడు ఆ యొక్క వృక్షము క్రింద సుమారు వందలు వేలు లక్షల మంది యువతీ యువకులు జీవన ఉపాధి పొందుతున్నారు దానికి చంద్రబాబు నాయుడు గారి యొక్క ముందు చూపు వలన సుమారు 50 సంవత్సరముల ముందు చూపుతో ఆ యొక్క హైటెక్ సిటీని నిర్మించిన గొప్ప వ్యక్తి మరి వీరితోపాటు మా ప్రాంతవాసి మా మండల వాసి మా జిల్లా వాసి మా బీసీ ముద్దుబిడ్డ మాజీ రెవెన్యూ శాఖ మాత్యులు మాజీ హోంశాఖ మాత్యులు టి దేవేందర్ గౌడ్ గారి యొక్క అండదండలతో బాబు గారి యొక్క స్ఫూర్తితో ఒక ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ను ఒక ఔటర్ రింగ్ రోడ్డును ఒక హార్డ్వేర్ పార్కును రకరకాల జాతీయ అంతర్జాతీయ సంస్థలను నెలకొల్పిన బాబు గారికి తలవంచి నమస్సుమాంజలు తెలియజేస్తున్నారు ప్రపంచ స్థాయి వ్యక్తి హైటెక్ సిటీని మరియు ఫ్యాబ్సిటీని ప్రపంచ దిగ్గజాలతో దాని యొక్క శంకుస్థాపనలు చేయించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు మరియు దేవేందర్ గౌడ్ గారు ఒక బిల్ క్లింటన్ ను ఒక ఉల్ పెన్షన్ తదితర అంతర్జాతీయ నాయకులను అంతర్జాతీయ పెట్టుబడి వర్గాలను తెచ్చిన బాబు గారు మా యొక్క హైదరాబాదును ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి ఆయన వ్యక్తి కాదు ఒక శక్తి భారతదేశంలో 12 శక్తి పీఠాలు ఉన్నవి అందులో బాబు గారు శ్రీశైల మల్లికార్జున స్వామి శక్తిపీఠం అని నేను వారిని అభివర్ణిస్తున్నాను మరియు బాబు గారు మా యొక్క అత్తగారి గ్రామము పాపిరెడ్డి గూడెం ప్రక్కనే ఉన్నటువంటి కమ్మదనం అనే చిన్న గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాలలో ఫుల్ పెన్షన్ గారితో ఒక్క మొక్కను వారి యొక్క హస్తములచే మొక్కను నాటించిన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి మొగోడు చంద్రబాబు నాయుడు అని నేను సగర్వంగా చెప్పుతా ఉన్నాను ఎందుకనగా అప్పుడు నేను రంగారెడ్డి జిల్లా విద్యా కమిటీ డైరెక్టర్గా విద్యార్థిని విద్యార్థులకు సేవలు




అందిస్తున్నాను కాబట్టి నేను చూసిన వ్యక్తిని మరియు నేడు కింజరపు అచ్చం నాయుడు గారి 25 వసంతాల వార్షికోత్సవం సందర్భంగా వారికి వారి యొక్క ధర్మపత్ని మాధవి గార్లకు మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి

# కొలువు తీరనున్న టీవీకే ప్రభుత్వం... రేపే విజయ్ ప్రమాణస్వీకారం

చెన్నై: తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అనుమతించారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం 3.15 గంటలకు విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. గవర్నర్ అపాయింట్మెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్రం లోక్భవన్లో ఆయన్ను విజయ్ కలిశారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు. కొత్త మంత్రివర్గంలో 9 మందికి అవకాశం చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. వరుస ట్విస్టులతో... ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్





అపాయింట్మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్భవన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిదంటూ అపాయింట్మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది..

## అందరూ ఆహ్వానితులే శ్రీ నరేంద్ర మోడీ బిజెపి సభలో పాల్గొనండి.

**మ హన్ న్యూస్ మే 9 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈనెల మే 10వ తేదీన భారత ప్రధాని మాన్యశ్రీ నరేంద్ర మోడీ గారు ముఖ్యఅతిథిగా పెరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో జరిగే భారీ బహిరంగ సభకు హాజరవ్వాలని మేడ్చల్ మల్కాజ్గిరి కుత్బుల్లాపూర్ బిజెపి అగ్రశ్రేణి నాయకులు పిలుపునిచ్చారని మహా న్యూస్ కు పెద్దబుద్దుల సతీష్ సాగర్ నాయకులు తెలియజేశారు.




## గోపాల కృష్ణ గోఖలే జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులు అర్పిస్తూ కర్నాటి




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ గోపాలకృష్ణ గోఖలే గారి జయంతి సందర్భంగా అభినందనలు వీరి యొక్క జననము, 9,5,1866, మరియు వీరి యొక్క మరణం, 19,2,1915, ఆరోజున మరణించినాడు భారత స్వాతంత్ర సమరయోధుడు సామాజిక సేవా నాయకుడు భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు 1885 నుండి 1905 వరకు, మితవాదులు ప్రాబల్యం వహించిన భారత జాతీయ కాంగ్రెస్లో ప్రముఖ పాత్ర వహించినాడు 1902 నుండి 1915 లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యునిగా ఉన్నాడు 1905లో సర్వెంట్ సాఫ్ట్ ఇండియా సొసైటీని ఏర్పాటు చేశాడు బ్రిటిష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించకున్నాను భారతీయులలో జాతీయ భావాన్ని పెంపొందించడానికి కృషి చేసినాడు వీరి యొక్క జన్మస్థలము కోతు లుక్ రత్నగిరి జిల్లా బాంబే రెసిడెన్సి బ్రిటిష్ ఇండియా వీరి యొక్క మరణ సమయానికి వీరి యొక్క వయస్సు 48 సంవత్సరాలు బాంబే ప్రెసిడెంట్ ఎలిఫెంట్ స్టోన్ కళాశాల వృత్తి ఆచార్యుడు రాజకీయ నాయకుడు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం భాగస్వామి సావిత్రిబాయి వీరు 18 80 నుండి 18 87 మరణం మరియు 18 87 నుండి 1899 రిషి భామ సంతానం కాశీ భాయ్ గోదా భాయ్ తల్లిదండ్రులు కృష్ణారావు గోఖలే తండ్రి , వాలు భాయ్ బాల్యం విద్య గోపాలకృష్ణ గోఖలే 1866 మే 9 సంవత్సరంలో చెన్నై ప్రెసిడెంట్ ప్రస్తుతం చెన్నైలో వడపళని లో జన్మించినాడు వారిది పేద బ్రాహ్మణ కుటుంబం కానీ ఆయన తల్లిదండ్రులు ఆయనకు ఆంగ్ల మాధ్యమంలోనే విద్యను ఏర్పాటు చేశారు ఆ విద్యతో బ్రిటిష్ ప్రభుత్వంలో ఏదైనా గుమస్తానో చిరు ఉద్యోగిగాను స్థిరపడతాడని వారి ఆలోచన కళాశాల విద్యాభ్యాసం మొదటి తరం భారతీయుల్లో గోపాల గోఖలే ఒకడు ఏఫిన్ స్టోన్ కళాశాల నుండి విద్యను పూర్తి చేసి ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించడం వలన ఆయన ఆంగ్లంలో నిష్టాతుడు కాకుండా తత్వశాస్త్రాన్ని ఆకలింపు చేసుకున్నాడు జాన్స్ టు లార్డ్ మిల్ హేండ్సుప్ బర్క్ లాంటి తత్వవేత్తల భావనాలను అమితంగా అభిమానించాడు 18 ఏళ్ల వయసులోనే అతను డిగ్రీ పూర్తి చేశాడు ఇతను సర్వెంట్ ఆఫ్ సొసైటీని స్థాపించాడు మహమ్మద్ అలీ జిన్న మహాత్మా గాంధీ లకు రాజకీయ గురువు గోఖలే రెండుసార్లు వివాహం చేసుకున్నాడు 1880లో ఆయనకు సావిత్రి బాయితో బాల్యవివాహం జరిగింది ఆమె కొంతకాలానికి అనారోగ్యంతో మరణించింది తర్వాత 1887లో రిషిభామ అనే ఆమెను వివాహం చేసుకున్నాడు ఆమెకు ఇద్దరు కుమార్తెలు జన్మించినారు 1899లో ఆమె మరణించింది తర్వాత ఆయన మళ్ళీ వివాహం చేసుకోలేదు ఆయన సంతానాన్ని బంధువులే పెంచి పెద్ద చేశారు నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి

## ప్రతి మండలానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల జిల్లా స్టాపర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** మెట్పల్లి కోతుల సమస్యపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ కోతుల పునరుత్పత్తి నియంత్రించేందుకు ప్రతి మండలానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కోతుల బెడదతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా ఆరుతడి పంటలకు భారి నష్టం జరుగుతోందన్నారు ప్రస్తుతం ఏ పంటను కాపాడుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## నందిగామ పట్టణంలో పలువురుని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



09/05/2026,శనివారం. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నందిగామ పట్టణం 8వ వార్డు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మన్నెం దాసు గారిని, మరియు 1వ వార్డు అనాసాగరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులగం చార్లెస్ గార్లను వారి నివాసాలలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి హాస్పటల్ రిపోర్టులను పరిశీలించి పలుఆరోగ్య సూచనలు చేశారు.

## పలు వివాహా కార్యక్రమాలలో వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



09/05/2026, శనివారం. వీరులపాడు మండలం చౌటపల్లి గ్రామం లో గింజపల్లి శ్రీనివాసరావు గారి కుమారుని వివాహా రిసెప్షన్ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామం లో పొల్ల కొండస్వామి గారి కుమారుని వివాహ కార్యక్రమం లో పార్టీ నాయకులతో కలసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## చెన్నమనేని రాజేశ్వర్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీ కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ చెన్నమనేని రాజేశ్వర్ గారి వర్ధంతి సందర్భంగా నివాళు లు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సీనియర్ రాజకీయ నాయకుడు సిరిసిల్ల మాజీ శాసనసభ్యులు రాజేశ్వరరావు ఆరు సార్లు శాసనసభ్యులుగా గెలిచినాడు 1957లో మొదటిసారి శాసనసభ్యుడిగా గెలిచి సిరిసిల్ల నియోజకవర్గం నుండి ఐదు సార్లు మెట్పల్లి నుండి ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచినారు ఇతని స్వస్థలం కరీంనగర్ జిల్లా వేములవాడ మండలం మారుపాక గ్రామం రాజేశ్వరరావు రాజకీయ జీవితం సిపిఐ పార్టీతో ప్రారంభమైంది వ్యక్తిగత వివరాలు

చెన్నమనేని రాజేశ్వరరావు



చెన్నమనేని రాజేశ్వరరావు

వీరి యొక్క జననం, 31,8,1923, మారుపాక గ్రామం కరీంనగర్ జిల్లా వీరి యొక్క మరణం, 9,5,2016, ఆ రోజున హైదరాబాదులో మరణం రాజకీయ పార్టీ టిఆర్ఎస్ ఇతర పార్టీలు కమ్యూనిస్టు పార్టీ టిడిపి పార్టీ జీవిత భాగస్వామి లలితా దేవి సంతానం ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు మతం హిందూ ఆశయాలు కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులలో ఒకరు చెన్నమనేని రాజేశ్వరరావు 1923 ఆగస్టు 31న జన్మించినాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బీఎస్సీ ఎల్ ఎల్ బి పట్టా పొందినాడు. విద్యార్థి దశలోనే జాతీయ ఉద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమాలలో పాల్గొన్నారు జాతీయ జెండాను ఎగురవేశాడు హైదరాబాద్ రాజ్య విమోచన అనంతరం కమ్యూనిస్టు పార్టీలో చేరాడు కమ్యూనిస్టు పిడిఎఫ్ తరఫున ఐదుసార్లు శాసనసభ ఎన్నికలలో గెలిచినారు సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా సేవలందించినాడు 1999లో టిడిపిలో చేరారు తెలుగుదేశం పార్టీలో చేరి 2004లో శాసన సభ్యులుగా గెలుపొందినారు 2009లో ప్రత్యక్ష రాజకీయాల నుండి వైదొలిగి అతని కుమారుడు చెన్నమనేని రమేష్ బాబుకు టిక్కెట్టు ఇప్పించి గెలిపించినాడు వ్యక్తిగత వివరాలు ఇతని సోదరుడు చెన్నమనేని విద్యాసాగర్ రావు భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రముఖుడు కేంద్ర మంత్రిగా పనిచేసినాడు ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా ఉన్నారు. మరో సోదరుడు చిన్నమనేని హనుమంతరావు జాతీయస్థాయిలో పేరు పొందిన ఆర్థికవేత్త రాజేశ్వరరావు కుమారుడు చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ నియోజకవర్గము నుండి శాసనసభ్యులుగా పని చేశారు రాజేశ్వరరావు చిన్న కుమారుడు చెన్నమనేని వికాస్ వైద్యరంగంలో రేడియాలజీ స్టుగా పేరుపొందినారు రాజేశ్వర్ రావు గారు వీరు అనారోగ్యంతో అతను సోమవారం రోజున 2016 మే 9న తెల్లవారుజామున 3 గంటలకు సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు రాజేశ్వరరావు శత జయంతి సందర్భంగా ఆగస్టు 31 ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ప్యాకేజీ తొమ్మిది పనులకు మల్కపేట రిజర్వాయర్ తో పాటు దాని పరిధిలోని కాలువలకు మిడ్ మానేరు నుంచి అప్పర్ మానేరు దాక చెన్నమనేని రాజేశ్వరరావు పేరు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు నిర్ణయించినారు నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా మరొక్కసారి నివాళి లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా , వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి

## వీరరెడ్డిపల్లిలో ఘనంగా ఉచిత పశువైద్య శిబిరం



**మహాన్ న్యూస్,?దుబ్బాక :మే 09:** ప్రజా పాలన – ప్రగతి పాలన' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా,అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరరెడ్డిపల్లి గ్రామంలో ఉచిత పశుసంవర్ధక చికిత్స మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.?గర్భకోశ వ్యాధి నివారణ: 14కు పైగా పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స అందించారు.?నట్టల నివారణ: 22 దూడలకు మరియు 450 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు.25 పశువులకు వివిధ అనారోగ్య సమస్యలకు గాను సాధారణ చికిత్స అందించారు రైతులకు సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలు మరియు మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. ? ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాట్లపల్లి బాల మల్లేశం, ఉపసర్పంచ్ గంగానమైన కనకరాజు పాల్గొని రైతులకు పశువుల పోషణపై అవగాహన కల్పించారు.పశువైద్య అధికారులు డాక్టర్ మోహన్ లాల్ (వాూ), డాక్టర్ స్వాతి (వాూ), మరియు సిబ్బంది ఎండి బాబు మియా (వాూ), గోపాలమిత్రులు పరశురాములు, ఎండి షాబుద్దీన్, సత్యం మరియు ఓఎస్ సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని సేవలు అందించారు.

## చేతులెత్తేస్తున్న ప్రయివేటు ఆసుపత్రులు!



ప్రభుత్వ ఆరోగ్య పథకాలకు విముఖత సకాలంలో బకాయిలు చెల్లించడం లేదంటూ మెలిక బెంగళూరు : దేశంలోని సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కొండంత అండగా నిలిచే ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఇప్పుడు సంధిగ్ధంలో పడ్డాయి. ఒకప్పుడు తమ సామాజిక బాధ్యతగా, ఆదాయ వనరుగా భావించిన ప్రభుత్వ పథకాలను కొనసాగించేందుకు దేశంలోని దిగ్గజ ప్రయివేటు ఆసుపత్రులు ఇప్పుడు ఆసక్తి చూపడం లేదు. లాభదాయకత తగ్గడం, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల్లో విపరీతమైన జాప్యం వంటి కారణాలతో మ్యాక్స్ హెల్త్‌కేర్, నారాయణ హెల్త్, ఫోర్టిస్ వంటి సంస్థలు ఈ పథకాల నుండి నెమ్మదిగా వెనక్కి తగ్గుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని అపోలో, యశోధ, కిమ్స్ లాంటి పెద్ద ప్రయివేటు హాస్పిటళ్లు ఈ సేవలను ఎప్పుడో నిలిపివేశాయి. ఈ పరిణామం వ్యాపార కోణంలో ఆసుపత్రులకు లాభదాయకంగా ఉండవచ్చు కానీ.. క్షేత్రస్థాయిలో పేద రోగుల పాలిట తీరని నష్టంగా మారుతోంది. ప్రయివేటు ఆసుపత్రులు ఈ సేవల నుంచి వెనక్కి తగ్గడం ద్వారా సామాన్య ప్రజలు ప్రాణాపాయ స్థితిలో కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పెద్ద ఆసుపత్రులు చేర్చుకోవడానికి నిరాకరించడం వల్ల రోగులు ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి తిరగాల్సి వస్తోంది. ఇది అత్యవసర సమయాల్లో చికిత్స అందక ప్రాణాపాయానికి దారితీస్తోందని రిపోర్టులు వస్తున్నాయి. మరోవైపు రోగులను చేర్చుకున్నా కూడా ప్రభుత్వ పథకం ఉన్నప్పటికీ, మందుల ధరలు లేదా ఇతర సర్వీస్ ఛార్జీల పేరుతో రోగుల నుండి అదనపు వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులు పథకాల నుండి వైదొలిగితే సామాన్యులు సరైన సౌకర్యాలు లేని చిన్న ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తుంది. తద్వారా వారికి నాణ్యమైన వైద్యం శాశ్వతంగా దూరమయ్యే ప్రమాదం ఉంది. ఆసుపత్రుల ఆర్థిక ఇబ్బందులు కూడా ఈ అసంతృప్తి జ్వాలలకు కారణమవుతున్నాయి. ప్రాక్సిస్ గ్లోబల్ అలయన్స్ నివేదిక ప్రకారం.. 2027 నాటికి ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. విశాఖపట్నం వంటి నగరాల్లో రాష్ట్ర ఆరోగ్య పథకాల విషయంలో జరిగిన సమ్మెలు ఇప్పటికే వేలాది మంది రోగులకు చికిత్సను దూరం చేశాయి. కొన్ని ఆసుపత్రులైతే ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకోవాల్సిన దుస్థితికి చేరుకున్నాయని తెలుస్తోంది. కీమోథెరపీ వంటి మందులను కొనుగోలు ధర కంటే తక్కువకు అందించాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తుండటంతో.. ఆరోగ్య భరోసా కల్పించాల్సిన పథకాలు ఇప్పుడు వివాదాలకు వేదికగా మారాయి. అప్పుల పాలే..! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఈ ధరల వ్యత్యాసాన్ని, బకాయిల జాప్యాన్ని పరిష్కరించకపోతే ఆర్థిక స్తోమత లేని రోగుల ప్రాణాలకు గ్యారెంటీ లేని పరిస్థితి ఏర్పాడవచ్చని సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కేవలం పథకాలను ప్రకటించి చేతులు దులుపుకోకుండా.. ఆసుపత్రులకు చెల్లించే ధరలను కాలానుగుణంగా సవరించడం.. బకాయిలను వెంటనే విడుదల చేయడం ద్వారా మాత్రమే ఈ సంక్షోభాన్ని నివారించగలదు. లేనిపక్షంలో అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యం కేవలం కాగితాలకే పరిమితమై.. సామాన్యుడు వైద్యం కోసం అప్పుల పాలయ్యే ప్రమాదం పొంచి ఉంది.

## నేరుగా సమస్యలు పరిష్కరిస్తున్న అధికార యంత్రాంగం కేఎల్ఆర్

### క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యంపై దృష్టి: కిచ్చెన్న



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 9** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ..ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొదలై నేటికి 63 రోజులు పూర్తయిందని కేఎల్ఆర్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 99 రోజుల బృహత్తర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాలతో పాటు అధికారులు క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ... వైద్య, విద్య, సాగు, పారిశుద్ధ్యం, రోడ్డు భద్రత, మహిళా సాధికారత పలు అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అధికార యంత్రాంగాన్ని కేఎల్ఆర్ కొనియాడారు. ప్రజలు సైతం సమస్యలను నేరుగా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక సదస్సులో వివరిస్తున్నారని లక్ష్మారెడ్డి చెప్పారు. మరో 36రోజుల పాటు కొనసాగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా నేరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి అన్నారు

## బ్రేక్ ఫాస్ట్ విత్ డాక్టర్స్ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటల రాజేందర్.



**మ హన్ న్యూస్ మే 8 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈనెల 10వ తేదీన ఆదివారం గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు ముఖ్యఅతిథిగా నిర్వహించబడే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని సంకల్పంతో సమాజంలోని విద్యావంతులు ప్రముఖులు వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను భాగస్వామ్యం చేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఐఎంఏ డాక్టర్స్ అసోసియేషన్ కొంపెల్లి బ్రాంచ్ తెలంగాణ రాష్ట్రం నాయకులతో అల్పార సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారితో కలిసి కొంపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుని బాధ్యతతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య వృత్తిలో కొనసాగుతున్న వారి యొక్క సమస్యలు తెలుసుకున్న రాజేందర్ గారు ఆ సమస్యల యొక్క సాధ్య సాధ్యాలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ నరేంద్ర మోడీ గారు మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత మొదటిసారి భాగ్యనగర్ కి వచ్చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పాల్గొని విజయవంతం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వర్మ వెంకటేశ్వరరావు, సెక్రటరీ డాక్టర్ శరత్చంద్రరావు, డాక్టర్ హరి కిరణ్ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి జిల్లా నాయకులు మోహన్ రెడ్డి మల్లికార్జున ముదిరాజ్ శివాజీ రాజు కొంపల్లి డివిజన్ నాయకులు మాధురి, మధు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య లెనిన్ నగర్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశం జగదిరిగుట్ట.



**మహాన్ న్యూస్ మే 9 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** రోడా మేస్త్రి నగర్ డివిజన్ లెనిన్ నగర్ నివాసి ఎన్నికల్లో విజయం సాధించిన రాజారెడ్డి అధ్యక్షుల వారి కమిటీ ఈరోజు సమీప పోలీస్ స్టేషన్ జగదీరిగుట్ట ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ సావధానముగా, మర్యాదపూర్వకంగా కలిసి ఇన్స్పెక్టర్ సారును శాలువాతో సన్మానించినారు. తదుపరి కాలనీ సమస్యలపై చర్చా వేదిక జరిగినది రక్షక బటుల సహాయకారాలు ఎంతవరకు అవసరమనే అంశాలపై చర్చ జరిగి ఇరువర్గాలు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు తారా సింగ్ సీనియర్ నాయకులు రామ్ నర్సయ్య సురేష్ అజయ్ ఆనందం శివకుమార్ యాదవి మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిమాద్రి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన పెద్దలు రాజ్యసభ సభ్యులు వేయం నరేందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ కూన మాజీ ఎమ్మెల్యే.



**మహాన్ న్యూస్ మే 9 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈరోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల పరిధిలోని రాంపల్లి దయార్లో ఈరోజు అంగరంగ వైభవంగా జరిగిన హిమాద్రి వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పెద్దలు రాజ్యసభ సభ్యులు వేయం శ్రీ నరేందర్ రెడ్డి గారితో కలిసి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఈ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ స్వామి వారిని దర్శించుకున్నారు అగ్రశ్రేణి క్రియాశీల నాయకులు. అనంతరము ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ కందడి హనుమంత రెడ్డి, అంజిరెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551